గ్రామాలలో పారిశుద్ధంపై దృష్టి పెట్టండి: డీఎల్పీఓ

విశాలాంధ్ర – అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని అన్నీ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధంపై దృష్టి పెట్టాలని డీఎల్పిఓ డి నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో తాజ్ మస్రూర్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ మాట్లాడుతూ గ్రామాలలో నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని కార్యదర్శులకు ఆయన సూచించారు. మరుగుదొడ్లు పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మురికి కాలువ వద్ద పూడిక తీత పనులు చేపట్టి బ్లీచింగ్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ విస్తరణ అధికారి డి రమేష్, పంచాయతీ కార్యదర్సులూ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 3 ఆగస్టు, 2024. 8 పేజీలు

ఆఫ్కాస్ నిబంధనలను పక్కనపెట్టిన

కావలి కమిషనర్‌పై చర్య తీసుకోవాలి:సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : ఆఫ్కాస్ నిబంధనలను పక్కన పెట్టిన కావలి మున్సిపల్ కమిషనర్ పైచర్య తీసుకోవాలి అని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కోరారు. నెల్లూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా దామ అంకయ్య మాట్లాడుతూ ఆఫ్కాస్ నిబంధనలకు విఘాతం కలిగిస్తున్న కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని

2

మత్స్యకారుల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

- జగన్ పాలన మత్స్యకారులకు శాపమైంది - జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ జగన్ పాలనలో నిర్వీర్యం
- 3నెలల్లో జువ్వలదిన్నె హార్బర్ పెండింగ్ పనుల పూర్తిపై దృష్టి - నెల్లూరుజిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి ముఖ్యమంత్రిని కోరతాం
- మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి

విశాలాంధ్ర–బిట్రగుంట :జువ్వలదిన్నె మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర రోడ్ల మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద నిలిచిపోయిన పనులు, పూర్తయిన పనులను పరిశీలించేందుకు మంత్రి శుక్రవారం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2014–19 ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం చంద్రబాబు అనేక కార్యక్రమాలు, ప్రాజెక్టులు తెచ్చారు. వాటిలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఒకటి. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంతంలో అనేకమంది మత్స్యకారులు ఉపాధి కోల్పోతారనే ముందు చూపుతో చంద్రబాబు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జువ్వలదిన్నె హార్బర్ ను నిర్వీర్యం చేసింది. ఈ హార్బర్‌ను వేరొక ప్రాంతానికి మారుస్తామని చెప్పి మత్స్యకారులను మనోవేధనకు గురిచేశారు. 5ఏళ్ల పాటు పనులను ఎక్కడికక్కడ నిలిపేశారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో నిలిచిపోయిన పనులను పూర్తిచేసి సంబంధిత వర్గాలకు వాటిని అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. జువ్వలదిన్నె హార్బర్ వద్ద నిలిచిపోయిన ప్రతి

2లో

కావలి కమిషనర్‌పై

(మొదటి పేజి తరువాయి) మంత్రి నారాయణని కోరడం జరిగింది. సుమారు పది సంవత్సరాల నుండి కావలి మున్సిపాలిటీలో 100మంది డైలీవేజెస్‌లో పనిచేస్తున్నారు. వీరందరూ 2020 నవంబర్ నెలలో ఆఫ్కాస్ లో చేర్చుకోవాలి కానీ చేర్చుకోలేదు కావలి మున్సిపల్ కమిషనర్ కూడా 2016నుండిపనిచేస్తున్న కార్మికులనుఆఫ్కాస్ లో చేర్పించుకోకుండా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చెప్పారని దాదాపు 27 మందిని అప్కాస్లో చేర్పించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇది నిబంధనలకు వ్యతిరేకం. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ తన తప్పుడు నిర్ణయాన్నిఉపసంహరించుకొని 2016 నుండి పనిచేస్తున్న కార్మికులను ఆప్కాస్‌లో చేర్పించుకోవాలని కోరామని దానిని పెడచెవిన పెట్టి అక్రమ పద్ధతిలో వాళ్ళిష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయాలన్నీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళామని వెంటనే స్పందించి కార్మికులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నందిపోగు రమణయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్ల పోరాటం ఫలించింది

విశాలాంధ్ర–ముత్తుకూరు: ఎస్సీ, ఎస్టి కులాల వర్గీకరణ చేయాలంటూ అప్పుడే అన్ని కులాలకు సామాజిక న్యాయం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అన్ని కులాలకు న్యాయం చేకూరుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆలూరు గౌతం మాదిగ్, పల్లాల కృష్ణయ్య మాదిగలు తెలిపారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఈనెల 1వ తేదీన ఆయా రాష్ట్రాలకు రిజర్వేషన్లను వర్గీకరించుకునే అధికారం కల్పిస్తున్నట్టు తీర్పు ఇవ్వడం జరిగింది. దీంతో ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చేపట్టిన 30 ఏళ్ల పోరాటం ఫలించిందని వారు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేయడం వల్ల 59 కులాలకు సమాన న్యాయం చేకూరుతుందని వారు ఆశ భావం వ్యక్తం అలాగే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తీర్పును అమలు చేయాలని అప్పుడే ఎస్సీ కులాలన్నింటికీ న్యాయం చేకూరుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ముత్తుకూరు మండల కేంద్రంలోని అరుంధతి వాడలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దర్శి గుంట సుధాకర్, ప్రసాద్, శంకరయ్య, శశి కుమార్, మురారి కృష్ణ, పోలిచర్ల మురళి పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: రక్తదానం ప్రాణదానంతో సమానమని డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని రవి హాల్ ఏరియా కి చెందిన శ్రీ లతా అనే గర్భిణీ స్త్రీ కి అత్యవసర పరిస్థితుల్లో నాయబ్ సాబ్ వీధి కి చెందిన రెడ్డమ్మ అనే స్త్రీ కి గర్భ సంచి ఆపరేషన్ కు అరదుగా దొరికే (0–)రక్తం శ్రీను అనే సాఫ్ట్ వేర్ ఇంజనీర్ చే (0–) అలాగే, (0౦) కరెంట్ ఆఫీస్ ఉద్యోగి వెంకట్ చే రక్తదా నాలు చేయించినట్లు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలిపారు.

కుష్టు వ్యాధి రహిత సమాజానికి కృషి చేయాలి

విశాలాంధ్ర–నెల్లూరు: లెప్రసిక్ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ సర్వే కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు ఈరోజు మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడంజరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరికైనా పాలిపోయిన రంగు లేదా స్పర్శ లేని మచ్చలు ఉన్నవారిని , అలాగే చెమటలేని పొడిబారిన మచ్చలు గల వారిని మీయొక్క గ్రామాలలో ఆశా కార్యకర్తలు వెంటనే గుర్తించి సంబంధిత సూపర్వైజర్లకు లేదా వైద్యాధికారులకు తెలియజేయాలని తెలిపారు . ప్రతి సంవత్సరం జరిగే ఎల్సిడిసి అలాగే ఏ సి డి ఆర్ ఎస్ సర్వేల ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తుల అనుమానిత గల వారిని గుర్తించి 2027 సంవత్సరం నాటికి కుష్టి వ్యాధి రహిత దేశంగా భారతదేశాన్ని నిలబెట్టాలని ఆయన సిబ్బందికి సూచించారు . కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోని గుర్తించినచో అంగవైకల్యం నుండి కాపాడవచ్చునని తెలిపారు , మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారుగా 100 కేసులు పైబడి అనుమానిత కేసులు గుర్తించి అందులో రెండు పీబీ కేసులను కన్ఫర్మ్ చేసి చికిత్స కూడా ప్రారంభిస్తామని కందుకూరు మండలం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ డి జువేరియా భాను తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి. నరసింహులు ఫిజియోథెరపిస్టు , కే. వెంకటేశ్వరరావు డిపిఎమ్ఓ , పిహెచ్ఎన్ వరలక్ష్మి , హెల్త్ సూపర్వైజర్ యం. శ్రీనివాసరావు ల్యాబ్ టెక్నీషియన్ షేక్ ఫరూక్ అబ్దుల్లా , ఫార్మసిస్ట్ డి. విష్ణు తేజ తదితర సిబ్బంది పాల్గొన్నారు .

అంగన్వాడీ సెంటర్ 2లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర–నెల్లూరు: కందుకూరు మండలం మాచవరం లోని అంగన్వాడీ సెంటర్ 2 లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ ఇంచార్జ్ సిడిపిఓ ప్రభావతి హాజరై అంగన్వాడి కేంద్రం పరిధిలో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలు వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పక పట్టించాలని, డబ్బా పాలు ,పోత పాలు పట్టించడం వలన శిశువు ఎదుగుదల లోపంతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లీబిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంత అవసరమో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య, మహిళ పోలీస్, ఏఎన్ఎం మంజుల, హెల్త్ అండ్ న్యూట్రిషన్ సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యం

విశాలాంధ్ర–ముత్తుకూరు: తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్య పుట్టిన పిల్లలకు తప్పనిసరిగా ప్రతి తల్లి పాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందువల్ల బిడ్డ ఆరోగ్యంగా పెరిగే అవకాశం ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మనమ్మ తెలిపారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్టి కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు గర్భవతులకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన అరగంట లోపే ముర్రుపాలు బిడ్డకు పట్టాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఆ పాలలో వ్యాధినిరోధక శక్తి ఉంటుందని, ముర్రు పాలు ఇవ్వడం వల్ల బిడ్డ రోగాల బారి నుండి పడకుండా కాపాడుకోవచ్చని ఆమె తెలిపారు. తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకి అనుబంధం బలపడుతుందని, తల్లికి రూము క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చని, ఆరు నెలలు కచ్చితంగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఏడవ నెల నుండి అనుబంధ పోషకాహారంతో పాటు రెండు సంవత్సరాలు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు భాగ్యమ్మ, సుప్రజ, హెల్పర్ మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజి తరువాయి)పనిపై అధికారుల వద్ద పూర్తిస్థాయి వివరాలు సేకరించారు. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతాం. రానున్న 3నెలల్లో పెండింగ్ పనులన్నింటినీ ఏ విధంగా పూర్తిచేయాలో కసరత్తు చేస్తాం. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను అతి తక్కువ సమయంలోనే మత్స్యకారులకు కానుకగా అందించేందుకు ముఖ్యమంత్రి సంసిద్ధంగా ఉన్నారు" అన్నారు. దేవదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ "జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి పూర్తిగా దూరమైంది. గత ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టును కూడా జగన్ పూర్తిచేయడానికి ఇష్టపడలేదు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కొన్ని వేల మందికి జీవనాధారం. దీన్ని కూడా జగన్ ప్రభుత్వం మంటగలపాలని ప్రయత్నం చేసింది. నెల్లూరుజిల్లాలో గతంలో చంద్రబాబు దగదర్తి విమానాశ్రయానికి శ్రీకారం చుట్టారు. దీన్ని కూడా జగన్మోహన్ రెడ్డి నిలిపేశాడు. జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను నిలిపేయడం పై తప్ప, పూర్తిచేయడంపై ఏనాడూ దృష్టి సారించలేదు. నెల్లూరుజిల్లాలో రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి విమానాశ్రయం, కృష్ణపట్నం పోర్టు వంటి అనేక గొప్ప ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ జిల్లాకు 3 జాతీయ రహదారులు అనుసంధానమై ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నెల్లూరుజిల్లాకు అనేక పెట్టుబడులు వస్తాయి. దీనివల్ల రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఈ విషయాలన్నింటిపై ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు మా వంతు కృషి చేస్తాం" అని అన్నారు.

పెండింగ్ పనులపై అధికారులతో మంత్రులు సమీక్ష :

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పెండింగ్ పనులపై మంత్రులు రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, దేవదాయ,ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక టీడీపీ నేతలు, తదితరులతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద సమీక్ష నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న పనులు, పూర్తయిన పనుల వివరాలన్నింటిపై కూలంకషంగా చర్చించారు. పెండింగ్ పనులను పూర్తిచేసేందుకు అవసరమైన వివరాలన్నింటిపై రిపోర్టు తయారు చేసి ఇవ్వాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు మెరుగైన బోట్లు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, దీనికోసం ప్రభుత్వం నుండి ఏమేమి మత్స్యకారులకు చేయగలమో అవన్నీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను పూర్తిస్థాయిలో మత్స్యాకారులకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారుల సమన్వయంతో పనిచేయాలని మంత్రులు ఆదేశించారు. అనంతరం ఫిషింగ్ హార్బర్ వద్ద పూర్తయిన పనులు, పూర్తిచేయాల్సిన పనులను మంత్రులు, అధికారులు పరిశీలించారు. అవసరమైన మార్పులు, చేర్పులపై అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఫిషింగ్ హార్బర్ కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.

విమానాశ్రయం శంకుస్థాపన స్థలం పరిశీలన:-

నెల్లూరుజిల్లా, దగదర్తి వద్ద 2019 జనవరి 6న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంతర్జాతీయ విమానాశ్రయం కోసం శంకుస్థాపన చేసిన స్థలాన్ని, శంకుస్థాపన సమయంలో వేసిన స్థూపాన్ని మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, అధికారులు పరిశీలించారు. విమానాశ్రయం పనులు నిలిచిపోవడానికి గల కారణాలు, పనులు ప్రారంభించడానికి అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. విమానాశ్రయానికి సంబంధించిన స్థలాలు, వాటికి సంబంధించిన కొన్ని సమస్యలను జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు మంత్రులకు వివరించారు. ఆ సమస్యలన్నింటినీ పరిష్కరించుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కలెక్టర్‌ను కోరారు. రానున్న ఐదేళ్లలో నెల్లూరు జిల్లాలో విమానాశ్రయాన్ని తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఆనం అన్నారు.

ఆదివారం కళాంజలి సంగీత సందడి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆదివారం నెల్లూరులోని టౌన్ హాల్లో కళాంజలి సంస్థ సంగీత సందడి చేస్తుందని సంస్థ వ్యవస్థాపకులు కళాంజలి అనంత్ తెలిపారు. నెల్లూరులోని గానం అకాడమీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా కళాంజలి సంస్థ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని దేశ విదేశాల నుండి ఎంతోమంది ప్రముఖులను నెల్లూరుకు రప్పించి వారందరిచేత నెల్లూరు జిల్లా ప్రజానీకానికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వారిని పరిచయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జి లిటిల్ చాంప్స్ విజేత సాయి వేద వాగ్దేవికి కళాంజలి అవార్డును అందజేయడం జరుగుతుంది అదేవిధంగా ఈటీవీ పాడుతా తీయగా గాయని జ్ఞాన శ్రీ, అనూష, గాయత్రి, అభిజిత్ రామ్, శ్రీకృతి లచే స్వరఝరి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అదే విధంగా ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకు సినిమా పాటలు అన్నమయ్య కీర్తనలపై జూనియర్స్, సీనియల్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లాయర్ వారపత్రిక సంపాదకులు తుంగ శివప్రభాత్ రెడ్డి, విశ్వ సాయి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ, వాకాటి విజయ్ కుమార్, వీరిశెట్టి హజరత్ బాబు, డాక్టర్ సర్వేపల్లిఅజయ్ కుమార్, బలరాం నాయుడు, బయ్యా రవికుమార్ అతిథులుగా పాల్గొంటారు. అదేవిధంగా ఈ సంగీత పోటీలలో పాల్గొనే వారు 9848959575 నెంబరును సంప్రదించాలన్నారు.

లైసెన్స్ ఆధారంగా వాహన మిత్ర పథకాన్ని అమలు చేయాలి: సిఐటియు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆటోకార్మికులకు బ్యాడ్జితో సంబంధం లేకుండా లైసెన్స్ ని పరిగణలోకి తీసుకొని వాహన మిత్ర పథకాన్ని అమలు చేయాలని సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాహన మిత్ర పథకం బ్యాడ్జిలతో సంబంధం లేకుండా లైసెన్సు ఉన్న ప్రతి డ్రైవర్కి వర్తింప చేయాలని కోరుతూ శుక్రవారం నవాబ్ పేటలోని జలకన్య బొమ్మవద్ద నుండి ఏబీఎం కాంపౌండ్ వరకు ఆటో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల మెడకు ఉరితాడుగా మారనున్న క్రిమినల్ హిట్ అండ్ రన్ చట్టం 106తో పాటు ఆటో కార్మికులపై అధిక పెనాల్టీలు వేసే జీవో నెంబర్ 21ని వెంటనే రద్దు చేయాలని, ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 16వ తేదీ శుక్రవారం సాయంత్రం 3-30 గంటలకు ఏబీఎం కాంపౌండ్ వద్ద నుండి నర్తకి సెంటర్ వరకు జరుగు భారీ ర్యాలీ, అనంతరం 4.30 గంటలకు నర్తకి సెంటర్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మికులు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ నగర కార్యదర్శి మురళి, బిరాంబాబు, కార్యదర్శి బిసరసింహ, ఆటో కార్మిక సంఘం నాయకులు నివాస్, రాజా, నాగేశ్వర రావు, అంకయ్య, సుబ్బారెడ్డి, రమేష్, చంగయ్య తదితరులు పాల్గొన్నారు

పాఠశాలలో విద్యార్థులకు స్టేషనరీ సామగ్రి పంపిణి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని కొత్త ఎస్సీ కాలనీలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శుక్రవారం శ్రీజ పాలకేంద్రం ప్రోత్సాహంతో గుమ్మా వెంక టేశ్వర్లు తన స్నేహితులు రామయ్య ఆర్థిక సహాయంతో విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సాయంతో నోట్ బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిల్, ఇతర స్టేషనరీ సామగ్రిని పాఠశాల ఉపాధ్యాయుల ప్రధాన ఉపాధ్యాయులు కె.చిన్నసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు కె.వి.బి. ధప్రసాద్, యమునాలతో కలిసి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మా అశోక్, పాఠశాల సిబ్బంది స్నేహితులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏపిలో నూతన వైద్య కళాశాలల పరిస్థితి ఏంటి? :ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుపై పలు ప్రశ్నలు వేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఏయే జిల్లాల్లో కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిందో ఆ వివరాలు వెల్లడించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనల నుండి ఎన్ఎంసి ఆమోదించిన కొత్త వైద్య కళాశాలల వివరాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ లో ఏదైనా మెడికల్ కాలేజీకిసంబంధించి అనుమతి పత్రాలు తిరస్కరణకు గురయ్యాయా? అలాఅయితే దానికి గల కారణాలు తెలియజేయాలని కోరారు. అందుకుకేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అనుప్రియపటేల లిఖిత పూర్వకంగా సమాధాన మిచ్చారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమమంత్రిత్వ శాఖ ప్రభుత్వ లేదా ప్రైవేట్ వైద్య కళాశాలలులేని ప్రాంతాలు, జిల్లాలకుప్రాధాన్యత ఇస్తూ 'ఎస్టాబ్లిష్మెంట్ ఆఫ్ న్యూమెడికల్ కాలేజెస్ అటాచ్డ్ విత్ఎక్జిస్టింగ్ హాస్పిటల్ డిస్ట్రిక్ట్ అనే కేంద్ర ప్రాయోజిత పథకాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ పథకం కింద ఈశాన్య, ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో, ఇతర రాష్ట్రాలకు 60:40 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధుల పంపకం ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి చెప్పారు. ఈ పథకం కింద మొత్తం 157 మెడికల్ కాలేజీలకు మూడు దశల్లోఅనుమతులుఇచ్చినట్లు చెప్పారు. మూడో దశను 2019 ఆగస్టులో ప్రారంభించగా పిడుగురాళ్ల,పాడేరు,మచిలీపట్నం, ఏలూరు, మార్కాపురం,పులివెందుల,విజయనగరంలో వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఏడుప్రతి పాదనలువచ్చాయని తెలిపారు. వీటిల్లో పిడుగురాళ్ల, పాడేరు, మచిలీపట్నం ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం లభించింది దన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ వివరాల ప్రకారం,ఆంధ్రప్రదేశ్ కు చెందిన 10 ప్రభుత్వ,3 ప్రైవేట్ కళాశాలల గత ఐదేళ్లలో లెటర్స్ ఆఫ్ పర్మిషన్ (ఎల్ఓపి) కోసం ఎన్ఎంసికి దరఖాస్తు చేశాయన్నారు. వీటిలో 6 వైద్య కళాశాలలు 5 ప్రభుత్వ 1 ప్రైవేట్ లెటర్స్ ఆఫ్ పర్మిషన్ పొందినట్లు కేంద్ర సహాయ మంత్రి సమాధానమిచ్చారు.

కలిగిరిలో ఎమ్మార్పిఎస్ సంబరాలు

విశాలాంధ్ర-నెల్లూరు: ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో రిజర్వేషన్ ల వర్గీకరణ సాధనకై గత 30 సంవత్సరాల గా జరుగుతున్న పోరాట ఫలితంగా నేడు ఢిల్లీ లోని సుప్రీం కోర్టు %బజ% వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివడంతో ధర్మాసనం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ నేడు కలిగిరి మండలం ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఒమందబికృష్ణబిమాదిగబిఅన్న గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి శుభాకాంక్షలు తెలియజేసి బాణ సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.. అనంతరం నాయకులు కేకు కటింగ్ చేసి, ఎమ్మార్పిఎస్ నాయకులకు, అభిమానులకు స్వీట్లు పంచి పెట్టారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వర్గీకరణ సాధనకై ఏర్పడిన ఎమ్మార్పిఎస్ ఉద్యమం ఎన్నో మనవియా ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ఎన్నో విజయాలను సాధించిందని తెలిపారు..గత 30సంవత్సరాలనుండి ఒకే అంశం మీద పోరాడిన ఏకైక ఉద్యమం ఉద్యమమే అని తెలిపారు..నేడు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో అభినవ అంబేద్కర్ గౌ"మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ అన్నగారి నాయకత్వం లో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ సాధించి మాదిగ బిడ్డల భవిష్యత్ కు పూల బాట వేస్తామని తెలిపారు..30యేండ్లగా మంద కృష్ణ మాదిగ అన్నగారి నాయకత్వం లో %వీర్రా% ఉద్యమం లో అలుపెరుగనిపోరాటం చేసిన మాదిగ వీరులకు, వీర నారిమణులకు, ఎమ్మార్పిఎస్ ఉద్యమం లో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు, నిరంతరం మా వెన్నంటే ఉండి మమ్మల్ని ముందుకు నడిపించిన వివిధ వర్గాల నాయకులకు, అభిమానులకు మా శ్రేయోభిలాషులకు మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపా రు.ఈ కార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు..

డిఐఓ డాక్టర్ ఉష్శ్రీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- పీలేరు : చిన్నారులకు సకాలంలో అన్ని టీకాలు సరైన ఉష్ణోగ్రతలలో సురక్షితంగా ఇప్పించడమే మనము శిశువులకి ఇచ్చే మొదటి జన్మదిన కానుక,అని జిల్లా వ్యాధి నిరోధక టీకాల నిర్వాహకణాధికారిని డాక్టర్ ఉష్శ్రీ సిబ్బందికి సూచన లిచ్చారు. శుక్రవారం జిల్లా వ్యాధినిరోధక టీకాల నిర్వాహణాధికారి డా. ఉష్శ్రీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తలుపులను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

విశాలాంధ్ర -మనుబోలు: తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేష్టమైన ఆహారమని మనుబోలు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ రమణమ్మ అన్నారు. మనుబోలు మండలంలోని లక్ష్మీ నరసాపురం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ పిడి ఆదేశాల మేరకు వెంకటాచల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి సూచనలతో ఈనెల 1వతేదీ నుండి 7వతేదీ వరకు మండలంలో అన్ని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులు రావన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలను తప్పకుండా తాగించాలి అన్నారు. ముర్రుపాలు పుట్టిన బిడ్డకు మొదటి టీకావలె పనిచేస్తుందన్నారు. తల్లి పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు రేవతి,విజయమ్మ, గౌరీ, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

రాపూరు-1సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం

విశాలాంధ్ర: రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని బిట్ 1 సచివాలయం సిబ్బంది ప్రజల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు. అందరికీ అందుబాటులో ఉండి మెరుగైన సేవలను అందించాలనే దృఢ సం కల్పంతో సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇందుకు భిన్నంగా రాపూరు పట్టణ కేంద్రంలో ఉన్న రాపూరు-1 సచివాలయం మాత్రం భూములకు సంబంధించిన అడంగల్,1-బి లాంటి చిన్నపాటి పనులకు వచ్చిన వారికి చేసే స్థితిలో కూడా లేదు. పైగా అవసర నిమిత్తం సచివాలయం కు వచ్చిన వారికి నిర్లక్ష్య సమాధానం చెప్పి పంపిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో కార్యాలయం పరిపాలన అధికారి దృష్టికి తీసుకెళ్లగా 1-బి అడంగల్ అనేవి ఏ సచివాలయం లోనైనా తీసుకోవచ్చునని. ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని అలాగే సంబం ధించిన వారిపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటా మని తెలియజేశారు.

పొలాల్లో ఎలుకల నివారణ అవసరం

విశాలాంధ్ర-ముత్తుకూరు: రైతులు తాము పండించిన పంటను సక్రమంగా పొందాలంటే పంటను నాశనం చేసే ఎలుకలను నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇందుకూరుపేట వ్యవసాయ శాఖ ఏడిఏ రాజకుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బలిజ పాలెం సచివాలయం పరిధిలో రైతులు వేసిన వరి పంట భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో ఎలుకల తీవ్రత ఎక్కువగా ఉండడాన్ని తాను గమనించానని వాటి నివారణకు రైతులు తక్షణం చర్యలు చేపట్టకపోతే పంట నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. అందుకోసం రైతులు బ్రోమ డయోలిన్ లేదా జింక్ ఫాస్ఫేట్ ముందును ఉపయోగించి ఎలుకలను నివారించుకోవచ్చని తెలిపారు. అలాగే బ్రోమో డయోలిన్ మందును రైతులకు ఉచితంగా అందజేయడమే కాకుండా దానిని ఏ విధంగా ఉపయోగించాలన్న విషయాలపై కూడా ఆయన వారికి అవగాహన కల్పించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నారాణి మాట్లాడుతూ రైతులు పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలను 50 శాతం రైతు అన్ని రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్, కరీం తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సభ్యుడిగా ఎంపి వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: పార్లమెంట్పరిధిలోని పబ్లిక్ అండర్ టేకింగ్‌ల కమిటీ సభ్యుడిగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్సభ స్పీకర్ ఫలితాలు వెల్లడించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు ప్రభాకర్ రెడ్డి కమిటీ సభ్యుడిగాసేవలు అందించనున్నారు.కమిటీ ఆన్ పబ్లిక్ అండర్ టేకింగ్అనేది భారత పార్లమెంట్‌లోని మూడు ఆర్థిక స్టాండింగ్ కమిటీలలోఒకటి.ఇది ప్రభుత్వ రంగ సంస్థల నివేదికలు ఖాతాలను పరిశీలించే ఉద్దేశ్యంతో ఎంపిక చేయబడిన పార్లమెంటు సభ్యులతో రూపొందించబడుతుంది.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్

విశాలాంధ్ర- నెల్లూరు: కందుకూరు పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని ట్రాఫిక్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వై.ఏడుకొండలు ఓ చిన్న పిల్లల సైకిల్ విషయమై ఛేదించి మరి వారి సైకిల్ క్షేమంగా ఇప్పించడం జరిగింది .గత మూడు రోజుల కిందట ఆర్టీసీలో డ్రైవర్ గా పని చేస్తున్న ఉద్యోగి యొక్క కొడుకు రేంజర్ సైకిల్ పోయింది ఈరోజు సాయంత్రం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో నుండి ఓ పిల్లవాడు తొక్కుకుంటూ వెళుతుండగా చూసిన పిల్లల్లో కానిస్టేబుల్ దగ్గరికి వెళ్లి సార్ మా సైకిల్ అది అని అనడంతో చేదించి మరి సైకిల్ తీసుకొచ్చి వివరాలు కనుక్కొని వారి సైకిలను అప్పగించడం జరిగింది మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ వై.ఏడుకొండలు ను బాధిత కుటుంబీకులు మరియు పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని స్థానికులు అభినందనలు తెలిపారు

మాదిగల పోరాటం ఫలించింది : ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర - అనంతసాగరం: స్థానిక మండల కేంద్రంలో 30 సంవత్స రాల మాదిగల పోరాటం ఫలించిందని ధర్మం గెలిచిందని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఏసుపోగు బాబు మాదిగ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఇస్తూ భారతదేశ అత్యున్నత న్యాయస్థా నం సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, 30 సంవత్సరా ల మాదిగల పోరాటం ఫలించిందని, సుదీర్ఘకాలం పోరాటం చేసిన ఘనత మందకృష్ణ మాదికి దక్కుతుందని, సుప్రీంకోర్టు తీర్పు వెనుక దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాత్ర కీలకంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రా ష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వీరందరూ సహకారం వలన తీర్పు మాదిగల పక్షానవచ్చిం దని, 2004లో వర్గీకరణ చేసే అధి కారం రాష్ట్రాలకు లేదని తీర్పు ఇచ్చి న సుప్రీంకోర్టు ఇప్పుడు ఆ తీర్పుసరి కాదని వర్గీకరణ జరగడమే న్యాయ మని, వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఇవ్వడం శుభ పరిణా మం అని జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్ల ఫలాలు అందరికీ సమా నంగా అందాలన్నదే వర్గీకరణ సూ త్రం అని ఇందుకు దళిత సమాజం అందరూ కూడా అంగీకరించాలని ఆయన సూచించారు. ఈనెల 11వ తేదీన జరిగే మాదిగల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తదానంతరం మందకృష్ణ మాదిగ పటానికి పాలా భిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అవినాష్ దంతవైద్యులు, టిడిపి యువ నాయకులుఅనకర్ల కిరణ్ కుమార్,భూమన రాజు,బొర్ర బాబు, పెనగాలూరి పృథ్వి ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు దండు వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి కుటుంబంపై నిందలేయడమే దినచర్యగా కాకాణి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: కాకాణి గోవర్ధన్ రెడ్డి పనీపాట లేకుండా కరోనా ప్యాలెస్ లో కూర్చుని నోటికొచ్చినటు ట్టమాట్లాడుతున్నాడు. ప్రజలకోసం పనిచేసేవారిపై బురదజల్లడమే అజెండాగా పెట్టుకుని కుట్రలకు పాల్పడుతున్నాడు వైసీపీ పాలనలో దోపిడీకి పాల్పడిన వారికి ర్యాంకులు కేటాయిస్తే ఫస్ట్ ర్యాంకు జగన్మోహన్ రెడ్డిదయితే, రెండో ర్యాంకు కాకాణిదే జనం సొత్తు దోచుకోవడంలో కాకాణికి పోటి, సాటి ఎవరు రాలేరు . సర్వేపల్లి నియోజకవర్గంలో మొన్నటి వరకు ఏం జరిగిందో, ఇప్పుడు ఏం జరుగుతుందో ప్రజలందరూ చూస్తున్నారు . ఎమ్మెల్యేగా, మంత్రిగా ఇసుక, క్వార్ట్జ్, గ్రావెల్ లో వేల కోట్లు అడ్డంగా దోచేసిన కాకాణి ఈ రోజుశ్రీరంగనీతులుచెబుతున్నాడు మొన్నటి వరకు పంచభూతాలను దోచేస్తూ గడిపి ఇప్పుడు అధికారులను విమర్శించడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారుమొగళ్లూరు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా క్వార్ట్జ్ కొల్లగొట్టి కోట్లు దోచేసిన విషయాన్ని ప్రజలు ప్రత్యక్షంగా చూశారు వరదాపురం మైన్స్ లో ఏం జరిగిందో జిల్లా ప్రజలే కాదు.రాష్ట్ర ప్రజలందరూ గమనించారు ఇంటి చుట్టూ గ్రావెల్ గుట్టలుగా తోలి వ్యాపారం చేసుకున్న సంగతి కాకాణి మరిచిపోయినట్టు నటించినా ప్రజలు మరిచిపోరు. అప్పుడుఅంతాఈఅధికారులు ఎక్కడున్నారోఈ గోవర్ధన్ రెడ్డికి తెలియదాఎవరో సొంత అవసరాల కోసం రెండు ట్రాక్టర్లలో ఇసుక తీసుకెళ్లడాన్ని రాద్ధాంతంచేయడంఆయనకే చెల్లించిందిఅబద్ధాలు మాట్లాడటం గోవర్ధన్ రెడ్డికి జన్మ హక్కుగామారిపోయింది.. 45 రోజుల్లో వందల కోట్లు సంపాదించారనినోటికొచ్చినట్టు మాట్లాడటం ఆయనకే చెల్లిందిదోపిడీ అంటే రెండు ట్రాక్టర్లలో ఇసుక తీసుకెళ్లడం కాదు..వైసీపీ ప్రభుత్వ హయాంలో విరువూరు రీచ్ నుంచి వందల లారీల ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించడాన్ని దోపిడీ అంటారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుకు ఇసుకను అడ్డగోలుగా ఎగుమతి చేసిన గోవర్ధన్ రెడ్డి రెండు ట్రాక్టర్లను చూపి హడావుడి చేయడం విడ్డూరంగా ఉంది. సర్వేపల్లి నియోజకవర్గంలోని పంచభూతాలను అడ్డంగా దోచేసి కరోనా ప్యాలెస్ కట్టుకున్నాడు

తరతరాలకు సరిపోయేలా దోపిడీ చేసి ఆర్జించిన చరిత్ర గోవర్ధన్ రెడ్డి..మా నాయకుడి గురించి మాట్లాడటం హాస్యాస్పదం. సూరాయపాళెంలో డీసిల్టింగ్ పాయింట్ మంజూరు కాకుండానే వంద కోట్లు దోచేశారని మాట్లాడుతున్నాడు. నిద్రలేస్తే సోమిరెడ్డి కుటుంబంపై నిందలేయడమే కాకాణి గోవర్ధన్ రెడ్డికి దినచర్యగా మారిపోయింది. అదే సమయంలో మా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రజల కోసం ఏమి చేయాలని నిరంతరం తపిస్తున్నాడు నిరంతరం ప్రజల కోసం పనిచేయడమే అజెండాగా పెట్టుకున్నారు. ఎవరు అవినీతిపరులో, ఎవరు తమ కోసం తపిస్తున్నారో ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని గోవర్ధన్ రెడ్డి గుర్తుంచుకోవాలి. నిద్రలేస్తే నిందలేయడం, కుట్రలు చేయడం మాని నీకు చేతకాలేకపోయిన పొదలకూరు మండల అభివృద్ధి గురించి సలహాలైనా ఇవ్వు

ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నాం

విశాలాంధ్ర - పీలేరు :-పీలేరు కేంద్రంలో ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మాలమహానాడు పీలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లేపల్లి చంద్రయ్య ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం పీలేరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గంటపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల,మాట్లాడుతూ గతంలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని కొట్టి వేసిన ఇదే అత్యున్నత న్యాయస్థానం నేడు ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఏ విధంగా వర్గీకరణ సమంజసం అని తీర్పు ఇచ్చిందో ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లోనే తీర్పు వచ్చిందని దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు గమనించాలని సంవత్సరాల తరబడి మెజారిటీ జనాభా కలిగిన ఎస్సీలు 15 పర్సెంట్ రిజర్వేషన్ కే పరిమితమై విద్యా ఉద్యోగాలలో ఇబ్బందులకు గురి అవుతా ఉంటే రిజర్వేషన్ పెంచే ఆలోచన చేయని కేంద్ర ప్రభుత్వం కేవలం కొన్ని అగ్రవర్ణ మనువాద రాజకీయ పార్టీల ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే ఇలాంటి తీర్పుకు మద్దతు తెలిపిందని ఈ విషయంపై తిరిగి మరల సుప్రీంకోర్టులో కేసు వేస్తామని ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని రెండు తెలుగు రాష్ట్రాల ఎంపీలు పార్లమెంట్లో వర్గీకరణకు మద్దతు తెలిపితే ఎంపీల ఇళ్ల ముట్టడి కార్యక్రమానికి పిలుపునిస్తామని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలంతా ఏకతాటి పైకి వచ్చి భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేసే ఇలాంటి తీర్పులను వ్యతిరేకించాలని ఈ తీర్పుపై మేధావులు, సుప్రీం కోర్ట్ పునరాలోచించాలని కోరారు ఈ ఈ నిరసన కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగరిమడుగు సుభాష్, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున,సీనియర్ నాయకులు ద్వారక,జాతీయ అంబేద్కర్ సేవా సంఘం జిల్లా అధికార ప్రతినిధి మచ్చు రెడ్డయ్య, జిల్లా వ్యవసాయ అధ్యక్షులు దప్పేపల్లి సురేంద్ర, పీలేరు మాలమహానాడు మండల కార్యదర్శి టముకు ప్రభుతేజ,మండల సహాయ కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్, కార్యవర్గ సభ్యులు తుమ్మల రవి కుమార్, దుబ్బా వెంకటరమణ,డాబాల ద్వారకానాధ, పల్లంసురేంద్ర, తుమ్మల రవిచంద్ర, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చెంగల్ రాయులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ
ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- ఆగస్టు 8న ఎన్నికలు

విశాలాంధ్ర – నెల్లూరు :: ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీల ఎన్నికకు నగారా మోగింది. గురువారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ కమిటీ ఎంపిక ప్రక్రియ ఆగస్టు 8వ తేదీన జరగనుంది. ఎన్నికల ప్రక్రియను మండల విద్యాశాఖ అధికారులు, తాహశీల్దారులు, ఎంపీడీవోలు పర్యవేక్షిస్తారు. ఎంపికైన సభ్యుల పదవీకాలం రెండేళ్లు ఉంటుంది. వీరు పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి కృషి చేయాల్సి ఉంటుంది. ఓటర్ల జాబితాను సంబంధిత ప్రధానోపాధ్యాయులు గురువారం మధ్యాహ్నం నోటీసు బోర్డులో అంటించారు. అభ్యంతరాలను ఆగస్టు 5 వ తేదీ వరకు స్వీకరిస్తారు. అదేరోజు మధ్యాహ్నం ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తారు . సభ్యుల ఎంపిక ఆగస్టు 8న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట లోపు జరుగుతుంది. కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఎంపిక మధ్యాహ్నం జరుగుతుంది. వెంటనే పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల తొలి సమావేశం కూడా జరిగే విధంగా మార్గదర్శకాలను విడుదల చేశారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో
తల్లులకు, గర్భవతులకు అవగాహన

విశాలాంధ్ర-మనుబోలు: ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలు ఆగస్టు1 వతేది నుండి 7 వతేది వరకు జరుగు కార్యక్రమంలో వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజె క్టు పరిధిలో సిడిపిఓ విజయలక్ష్మి ప ర్యేక్షణలో మనుబోలు మండల పరిధిలోని జట్ల కొండూరు అంగన్వాడి కేంద్రంలో తల్లులకు, గర్భవతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ విజయలక్ష్మి గ్రామంలోని బాలింతలను సమావేశపరిచి తల్లిపాల ప్రాముఖ్యాన్ని వారికి అవగాహన కల్పించారు. ప్రతిబిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే రక్ష ,బిడ్డకు జన్మనిచ్చిన తల్లి గుర్తించుకోవాల్సిన ముఖ్యమైన సమాచారం.మొదటి ఆరు నెలల వరకు మీ శిశువు చనుబాలే ఆహారంగా ఇవ్వాలి. ఆరు నెలల నుండి తల్లిపాలుతో పాటు అనుబంధపు ఆహారాన్ని కూడా ఇవ్వాలి.మీ బిడ్డకు మీరు ఎంత ఎక్కువ చనుబాలు ఇస్తే అంత ఎక్కువగా పాలు ఉత్పత్తి అవుతాయి. మార్కెట్లో దొరికే ఏ బేబీ ఫార్ములాచనుబాలకు సాటి కావు.చనుబాలు ఇవ్వడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరిగి అంటూ వ్యాధులు అతిసారం, శ్వాసకు సంబంధించిన వ్యాధులు మూత్ర నాళం మరియు చెవికి సంబంధించిన అంటూ వ్యాధుల భారి నుండి పెద్ద రక్షణ కలుగుతుంది. తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా, ఆహ్లాదకరంగా ఎదుగుతారు. వీరిలో ఊభకాయం కూడా తక్కువగా ఉంటుంది. జన్మనిచ్చిన మొదటి గంటలోనే తల్లియొక్క పసుపు రంగులోని చక్కటి పాలు అనగా ముర్రుపాలు అమృతం లాంటివి.వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. బిడ్డను అనేక రోగాల నుండి సురక్షితంగా ఉంచుతుంది.తల్లిపాలు బిడ్డకు ఒకే ఒక జీవనాధారం.మీ బిడ్డలకు ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితాన్ని ఇవ్వండి. అనంతరం పౌష్టికాహారం స్టాల్స్ ను ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్టుమూడి నాగమ్మ ,ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్, మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ, ఏఎన్ ఎం రజిత, సుప్రియ ,అంగన్వాడీ టీచర్లు విజయమ్మ, సిహెచ్ విజయ, పి వెంకటసుబ్బమ్మ, పెంచలమ్మ ,సుభరామమ్మ ,ఆశ వర్కర్ ప్రమీల, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్యే ఇంటూరి కుటుంబం

విశాలాంధ్ర-కందుకూరు: తిరుమల తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామిని శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు స్వామివారిని సేవించి తరించారు. స్వామివారి దర్శనమునకు ఎమ్మెల్యే సతీమణి సౌజన్య , తనయులు కాలినడకన పయనించి ,దర్శనం చేసుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఉదయగిరి: మత్స్యకారుల సమస్యలను పరిష్కరించి వారిని తిరిగి ఆర్థిక పురోగతి వైపు నడిపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గండిపాలెం లో ఉన్న పొన్నె బోయిన చెంచురామయ్య జలాశయంపై వెంగళరావు నగర్ మత్స్యకార సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మొదటగా మాజీ మంత్రి మాదాల జానకిరాం వారసులు మాజీ ఎంపీటీసీ మాదాల రామచంద్రయ్య మృతికిసంతాపం ప్రకటించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన అనంతరం. ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్స రాలుగా జలాశయ అభివృద్ధికి కానీ మరమ్మతులకు కానీ ఒక్క పైసా నిధులు వెచ్చించిన దాఖలాలు లేవని కుడి ఎడమ కాలువలు గడ్డితో నిండిపోయి రాళ్లతో కూడిపోయి పారుదలకు అనుకూలంగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఇరిగేషన్ శాఖ మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు వైసీపీ అధికారంలో పూర్తిగా నిర్వీర్యమైపోయాయని ఆయన అన్నారు. మంత్రి అచ్చయ్య నాయుడుతో నియోజకవర్గంలోని సాగునీటి తాగునీటి వనరుల గురించి ప్రస్తావించారని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 217 జీవోను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రద్దు చేశారని దీనివల్ల నేరుగా మత్స్యకార కుటుంబాలే జలాశయాల్లో చెరువుల్లో చేపలు పెంచుకొని లబ్ది పొందవచ్చునని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన 217 జీవో ప్రకారం ఎవరైనా ఒక వ్యక్తి చెరువులో చేపలు పెంచుకొని అవి మచ్చకారులకు అమ్మాలని దానివల్ల కేవలం మత్స్యకారులకు 35% మాత్రమే ఫలితం దక్కేదని ఇప్పుడు 100% ఫలితానికి చేరువచేసిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు. నియోజకవర్గం లో తాగునీటి అవసరాల కోసం టిడిపి ప్రభుత్వంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ప్రారంభిస్తే దాన్ని కొనసాగించకుండా పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత వైసిపి పాలకులకే దక్కిందని దానిని కొనసాగించి పూర్తి చేసి ఉంటే15 వేల కుటుంబాలకు నియోజకవర్గంలో తాగునీరు అందలేదని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ముందు కావలసింది నీటి సౌకర్యమేనని పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ తో పాటు వెలిగొండ అంతర్భాగమైన సీతారాం సాగర్ ప్రాజెక్టు కూడా సాధించుకుంటే ఈ నియోజకవర్గానికి నీటి అవసరాలు పూర్తిగా తీరిపోతాయని అప్పుడు పరిశ్రమల స్థాపనకు కూడా అనుకూలంగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గ శాసనసభ్యుడిగా తన పరిధిలో ఉన్నంతవరకు సమస్యలు పరిష్కరిస్తానని నియోజకవర్గానికి నిధులు తీసుకొస్తానని శాసన సభ్యునిగా సాధించలేని పనులను ప్రజలతో కలిసి పోరాటం చేసైనా సాధిస్తానని ఆయన అన్నారు. నీటి కోసం అయితే పోరాటం చేయక తప్పదని తెలిపారు. తొందరలో పంచాయతీ నుంచి పరిపాలన సాగిస్తా నని తాను ప్రత్యేకంగా కార్యక్రమం రూపొందించుకుంటున్నానని ఒక్కొక్క పంచాయతీకి వెళ్లి రచ్చబండ నిర్వహించి ఆ పంచాయతీ సమ స్యలు పరిష్కరించుకుంటూ నియోజకవర్గ వ్యాప్తంగా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. మత్స్యకార సొసైటీ నాయకులు చెన్నరాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పి చెంచల బాబు యాదవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బయన్న, జిల్లా మైనారిటీ నాయకులు షేక్ రియాజ్, మాజీ ఎంపిటిసి అడుసుమల్లి వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు గూడూరు వెంకటేశ్వరరావు, అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, ఆనందరావు, మత్స్యకార సొసైటీ మొదటి లీడర్ వెంగయ్య, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇంజనీర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కలువాయి,కుల్లూరుసెక్టార్ పరిదిలో
ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి సెక్టార్ పరిధిలోని అంగ న్వాడి కేంద్రాలలో రాపూరు ఐసిడి ఎస్ ప్రాజెక్టు అధికారిని సునంద పర్యవేక్షణలో ప్రపంచ తల్లిపాల వా రోత్సవాలు జరుగుతున్న సందర్భం గా కలువాయి సెక్టార్ పరిధిలోని చింతలాత్మకూరు ఎస్ సి కాలిని లోని అంగన్వాడి కేంద్రంలో సూపర్ వైజర్ పద్మా,కుల్లూరు సెక్టార్ పరిధి లో కుల్లూరు లోని అంగన్వాడి కెం ద్రంలో సూపర్ వైజర్ కొండమ్మ బాలింతలకు,గర్భవతులకు తల్లిపా ల విశిష్టత పై అవగాహన కల్పించ డం జరిగింది.ఈ సందర్భంగా ప్రతి బిడ్డా ఎదుగుదలకు తల్లిపాల రక్ష అని,బిడ్డకు జన్మనిచ్చిన మొదటి ఆరు నెలల వరకు శిశువు చనుపా లు ఇవ్వాలని,తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని కూడా ఇవ్వల ని,తల్లి పాలె బిడ్డకు శ్రీరామ రక్ష అని తెలియజేసారు.బిడ్డకు ఎంత ఎక్కు వ చనుపాలు ఇస్తే అంత ఎక్కువగా పాలు ఉత్పత్తి అవుతాయని తెలి యజేసారు.చనుపాలు ఇవ్వడం వలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని.తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా,ఆనందంగా, ఆహ్లాదకరంగా ఎదుగుతారు తెలి యజేసారు.ఈ కార్యక్రమం లో బా లింతలు,గర్భవతులు ఏఎన్ఎం, అశా, కార్యకర్తలు,ఆయాలు పాల్గొ న్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్య

విశాలాంధ్ర-ముత్తుకూరు: పుట్టిన పిల్లలకు తప్పనిసరిగా ప్రతి తల్లి పాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందువల్ల బిడ్డ ఆరోగ్యంగా పెరిగే అవకాశం ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మనమ్మ తెలిపారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్టి కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు గర్భవతులకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన అరగంట లోపే ముర్రుపాలు బిడ్డకు పట్టాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఆ పాలలో వ్యాధినిరోధక శక్తి ఉంటుందని, ముర్రు పాలు ఇవ్వడం వల్ల బిడ్డ రోగాల బారి నుండి పడకుండా కాపాడుకోవచ్చని ఆమె తెలిపారు. తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకి అనుబంధం బలపడుతుందని, తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చని, ఆరు నెలలు కచ్చితంగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఏడవ నెల నుండి అనుబంధ పోషకాహారంతో పాటు రెండు సంవత్సరాలు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు భాగ్యమ్మ, సుప్రజ, హెల్పర్ మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హర్షం వ్యక్తపరిచిన పింఛన్‌దారుడు

విశాలాంధ్ర -అనంతసాగరం : అనంతసాగరం సచివాలయ ఎఎన్ఎం మస్తాన్ బి, స్థానిక రెవెన్యూ అధికారి బాబు సొంత ఖర్చులతో నెల్లూరు నారాయణ వైద్యశాలకు చికిత్స పొందుతున్న దగ్గరకువెల్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సిబ్బంది మస్తాన్ బి, బాబును అనంతసాగరం మండలం పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్, ఇన్చార్జి తాసిల్దార్ గిరీష్ అభినందించారు. అనారోగ్యంతో నెల్లూరు ఆసుపత్రిలో ఉన్నందున మా కోసం శ్రమించి ఇంత దూరం వచ్చి పెన్షన్ అందజేసిన ఏఎన్ఎం మస్తాన్ బి కి, వీఆర్వో బాబుకి లబ్ధిదారు హర్షం వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

రాపూరు సిఐగా బాధ్యతలు చేపట్టిన టి.విజయ కృష్ణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా శుక్రవారం టి.విజయ కృష్ణ బాధ్యతలు చెపట్టా రు.ఇక్కడ పనిచెసిన సర్కిల్ ఇన్స్పె క్టర్ సుబ్రమణ్యం బదిలి పై వెళ్లడం తో ఒంగోలు సిసిఎస్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తు న్నా టి.విజయకృష్ణ రాపూరు సర్కి ల్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు చెపట్టారు.

బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసిడి ఎస్ ప్రాజెక్ట్ పరిధి లోని అంగన్వాడి కేంద్రాలో ఈ నెల 1 వ తేది నుండీ 7 వతేది వరకు జరుగు చున్న తల్లి పా లు వారోత్సవాలలో బాగంగా రాపూ రు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ సునంద పర్యవేక్షణలో రాపూ రు మండలం లోని గోనుపల్లి సెక్టర్ లోని గోనుపల్లి అంగన్వాడి కేంద్రంలో గ్రామ కూటమి ప్రతినిదులు ఈగ రాజారెడ్డి, మల్లికార్జున రెడ్డి,కండె రమణయ్య మిగిలిన ప్రతినిదులతో పిల్లల తల్లులకు,బాలింతలకు, గర్భ వతులకు తల్లి పాల విశిష్టత పై అవగాహన కల్పించడం జరిగిందని సూపర్ వైజర్ రాజ్యలక్ష్మీ తెలియ జెసారు.ఈ సందర్భంగాగ్రామం లోని బాలింత లకు,గర్భవతులకు తల్లి పాలు బిడ్డలకు శ్రీరామరక్ష అని,ప్రతి బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే రక్ష అని, బిడ్డకు జన్మనిచ్చిన ప్రతి తల్లి గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన సమాచారం.మొదటి ఆరు నెలల వరకు శిశువుకు చనుబాలె ఆహా రంగా ఇవ్వాలని.ఆరు నెలల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహా రాన్ని కూడా ఇవ్వాలని. మీ బిడ్డకు మీరు ఎంత ఎక్కువగా చనుబాలు ఇస్తే అంత ఎక్కువగా పాలు ఉత్పత్తి అవుతాయని.మార్కెట్లో దొరికే ఏ బేబీ ఫార్ములా చనుబాలుకు సాటి కావు చనుబాలు ఇవ్వడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరిగి అంటువ్యా ధులు, అతిసారం ,శ్వాసకు సంబం ధించిన వ్యాధులు, మూత్ర నాళం మరియు చెవికి సంబంధించిన అం టూ వ్యాధుల భారి నుండి బిడ్డకు రక్షణ కలుగుతుందని. తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా, ఆనం దంగా, ఆహ్లాదంగా ఎదుగుతారు వీరిలో ఊబకాయం కూడా తక్కువ గా ఉంటుందని.జన్మించిన మొదటి గంటలోనే కేవలం తల్లి పాలు బిడ్డకు జీవ రక్షక బిందువులు .బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లి యొక్క పసుపు రంగులోని చిక్కటి పాలు అనగా ముర్రుపాలు అమృ తం లాంటివి. వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభి స్తాయి .బిడ్డను అనేక రోగాల నుండి సురక్షితమని, కాబట్టి తల్లిపాలుప్రతి బిడ్డకు అందేలే చేయాలని సూపర్ వైజర్ రాజ్యలక్ష్మీ తెలియజెసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్య కర్తలు,ఎఎన్ఎం,ఆశాలు,జి ఎంఎస్ కె లు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి ఎంపిడివోపోటి ధన్యవాదాలు

విశాలాంధ్ర -అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని 16 సచివాలయాల పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఉదయం 6 నుంచి సాయంత్రం వరకు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేశారని సచివాలయ సిబ్బందికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్ ధన్యవాదాలు తెలిపారు. 99% పెన్షన్లు పంపిణీ పూర్తి చేశామని ఆయన తెలిపారు.

కృష్ణపట్నం పోర్టు అధికారులతో ఎమ్మెల్యేసోమిరెడ్డి సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:నెల్లూరు ఆర్ అతిథి గృహంలో ఆర్.డబ్ల్యు.ఎస్, ఇరిగేషన్ అధికారులతోకలిసిఅదానీ కృష్ణపట్నం పోర్తుతోపాటు పామాయిల్ఫ్యాక్టరీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి పోర్టు, పామాయిల్ ఫ్యాక్టరీలకు గతంలో జరిగిన నీటి కేటాయింపులపై అధికారులతో చర్చించి పరిశ్రమలకు అవసరమైన నీటిని తరలించేందుకు చేపట్టాల్సిన పైపులైను నిర్మాణంపైన మీక్షించారు. అనంతరంఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపైన మీక్షజరిపిన సోమిరెడ్డి పొదలకూరులోని చిట్టేపల్లి తిప్ప వద్ద గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మెగావాటర్ ప్లాంటును వినియోగంలోకి తేవడంపై అధికారులతో చర్చించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్దేశపూర్వకంగామూలనపెట్టడంతో శిథిలావస్థకు చేరిన ప్లాంటు, డిస్ట్రిబ్యూటరీ యూనిట్లు, ట్యాంకర్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చే సాధ్యాసాధ్యాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశం జారీ చేశారు.

అబ్దుల్ అజీజ్‌ను కలిసిన మోషే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : నెల్లూరు కార్పొరేషన్ మాజీ మేయర్ మరియు నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ను నెల్లూరు నగరంలోని హరినాథపురంలో గల క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వం తరపున ఇచ్చే నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని కోరినట్టు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. స్పందించిన అబ్దుల్ అజీజ్ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచిన వారికి పార్టీ పదవులలో , ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత ఉండేలా చూస్తామని భరోసా కల్పించినట్లు మోషే మీడియాకు సమాచారం ఇచ్చారు.

ఇంటింటికి జ్వరం సర్వే,శానిటేషన్ డ్రైవ్

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డలం లోని వెపినాపి ప్రాధమిక ఆ రోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీలా రాజ్యం కుమారీ ప్రత్యక్ష పర్యవేక్షణలో సిబ్బందితో వైద్య శిబిరం నిర్వహించి,జోరెపల్లి, జెపు రం లో తల్లిపాలవారో త్సవాల వద్ద ఇంటింటా తిరిగి సీజనల్ వ్యాధులు మరియు పారిశుద్ధ్యం పై అరోగ్య అవగాహన కల్పించారు.

బుడ్డి ట్రైన్ లో అక్రమంగా మట్టి తవ్వకం

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీ రంగాచార్యుల కండ్రిక వద్ద బుడ్డి ట్రైన్ లో గత మూడు రోజుల కిందట గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళలో భారీ యంత్రాలతో డ్రైనేజీ కాలువలో శుభాలు 10 అడుగుల లోతులో మట్టిని తవ్వి కాలవ గట్టుపై వేయడం జరిగిందని స్థానిక టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం బుడ్డి డ్రాయింగ్ లో మట్టి తవ్విన ప్రదేశాన్ని మట్టిని విలేకరులకు చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల కిందట రావల బాబు లు పొలం సమీపంలో బుడ్డి డ్రైన్ లో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళల్లో మట్టిని తవ్వి గట్టున భారీ యంత్రాలతో వేయడం జరిగిందన్నారు. ఆ మట్టిని తరలించేందుకై గురువారం రాత్రి యంత్రాలు ట్రాక్టర్లతో మట్టి ప్రదేశానికి రావడంతో స్థానిక టిడిపి నాయకులు కొందరు అడ్డుకోవడంతో వారు యంత్రాలతో పరారయ్యారు. సంఘటన స్థలాన్ని శుక్రవారం ఉదయం టిడిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా తవ్వి పెట్టుకున్న మట్టిని తరలించేందుకై దుండగులు భారీ యంత్రాలతో రావడంతో తాము అర్ధరాత్రి అడ్డుకోవడం జరిగిందని దాంతో వారు పరారయ్యారని వారు తెలిపారు. ఈ విషయంపై స్థానిక డ్రైనేజీ ఏఈ లకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరిగింది అన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న డ్రైనేజీ ఏఈ శేషారెడ్డి జరిగిన సంఘటనను లిఖితపూర్వకంగా రైతులు రాసి ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. దీంతో రైతులు నాయకులు జరిగేటన సంఘటన లిఖితపూర్వకంగా రాసి ఆయనకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు దాసరి సీనయ్య, బొబ్బేపల్లి అంకయ్య, అలిముత్తు, నాగరాజు, రమేష్, శివ ప్రసాద్, రవీంద్ర, సచివాలయ కార్యదర్శి వాసు బాబు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం పరిమళించిన వేళ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలుమండలం వి యన్ ఆర్ పేటలో చెత్తకుప్పల దగ్గర ఆకలితో అలమటిస్తూ నడవటానికి రెండుకాళ్లు సహకరించని పరిస్థితిలో ఉన్న 30 సం వయస్సుగల అనాథ మహిళను ముంగమూరుభవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రం డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావుగురువారం ఆక్కున చేర్చునచేర్చుకొని ఆశ్రయం కల్పించాడు. నడవలేని పరిస్థితిలో ఉన్న మహిళను ఆదరణకేంద్రానికి తీసుకెళ్లి మహిళకు తనేస్వయంగా వెంట్రుకలు కత్తిరించి మంచి బట్టలు కట్టించి భోజనంపెట్టి ఆదరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ ఎన్నోరోజులు ఆకలి కి అలమటిస్తూ చెత్తకుప్పలే తన నివాసం అన్నట్లుగా ఉన్న మహిళను చేరదీసి ఆదరించామని తనరెండు కాళ్లుసహకరించక నడవలేకఉన్నదని మంచివైద్యం చేయించి మంచిమనిషిగా తయారుచేసి తనవారుఎవరు అనే విషయాన్ని కనుక్కుం టామన్నారు శుక్రవారం మహిళ గురించి సమాచార మిచ్చి ఒక మహిళ జీవితాన్ని కాపాడుటకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ సతీష్ నాయు డుకి విశాలాంధ్ర రిపోర్టరు కావాటి శ్రీనివాసులుకి కృతజ్ఞతలు

అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ పులివెందుల పట్టణంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మునయ్య తొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మురళి మాట్లాడుతూ ముందుగా మందకృష్ణ మాదిగ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు ఎస్సీ వర్గీకర ణకు మద్దతు తెలిపిన వివిధ రాజకీయ పార్టీలకు అలాగే పులివెందులకు వచ్చి మాతో భాగస్వామ్యం అయినా బిజెపి జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మాదిగల 30 ఏళ్ల పోరాట కలను సాకారం చేయడంలో చివరి ఘట్టంలో ఉన్నందుకు సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును కనుగుణంగా ఎస్సీ వర్గీకరణ దిశగా అడుగులు వేసి మాదిగలకు చిరకాల స్వప్నం నెరవేర్చాలని వారు కోరారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీరాములు తెలుగుదేశం పార్టీ ఎస్సీసెల్ నాయకులు ఈశ్వరయ్య సిద్దయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మంత్రి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జరుగుతున్న జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో కత్తెర పురుగు నివారణ

విశాలాంధ్ర-లింగాల: సస్యరక్షణ చర్యలతో మొక్కజొన్న పంటకు సోకిన కత్తెర పురుగును నివారించ వచ్చని వ్యవసాయాధికారి రమేష్ అన్నారు. లింగాల మండలంలోని ఇప్పట్ల రైతు సేవ కేంద్రం పరిధిలోని ఇప్పట్ల గ్రామంలో ఖరీఫ్ లో సాగు చేసిన మొక్కజొన్న పంటను శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ప్రధాన సమస్యగా ఉందని దీని నివారణకు మొదటగా రైతులు లోతు దుక్కులు చేయడం వలన భూమిలో ఉండే ప్యూపాలు ఎండకు పక్షులు బారినపడి ఉధృతి తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే 4 లింగాకర్షక బుట్టలు అమర్చాలన్నారు. విత్తన శుద్ధి సాయంట్రీనిలిప్రోల్ లేదా తాయోమితకాజం 6 ఎమ్ఎల్ ఒక కిలో విత్తనానికి కలిపి చేసుకోవడం వలన పంటను 15-21 రోజులు కాపాడుకోవచ్చని తెలిపారు. అలాగే కత్తెర పురుగు ఉధృతి ఎక్కువ గమనించినట్లయితే ఇమ్మమేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లేదా క్లోరాంట్రినిలిప్రోలే 0.4 ఎమ్ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. అలాగే 3జి గ్రాన్యుల్స్ గుళికలు మొక్క సూడులలో పడే విదంగా వేసి నివారించుకోవాలి. ఈ కార్యక్రమంలో ఇప్పట్ల రైతు సేవ కేంద్రం ఇంచార్జి హరిశిల్ప, రైతులు పాల్గొన్నారు

ప్రధానోపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి:ఎస్టీఎఫ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మున్సిపల్ మరియు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర అన్ని క్యాడర్ల ఖాళీలను ప్రమోషన్ల ద్వారా వెంటనే భర్తీ చేయాలని ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడపలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా కనీసం ఇద్దరు ఉపాధ్యాయుల ను నియమించాలని, ఉపాధ్యాయులకు ప్రతినెల ప్రమోషన్లు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను బోధ నేతర కార్యక్రమాలనుంచి విముక్తి కల్పించాలని, జీవో 117 రద్దు చేయాలని, పాఠశాల నిర్వహణ కోసం అవసరమయ్యే పాఠశాల గ్రాంటును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హై స్కూల్స్ నందు అన్ని తరగతులలో తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలను సమాంతరము గా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు జిల్లా కార్యదర్శులు ఆలమూరు ప్రసాదు, బి చంద్రశేఖర్ విద్యాసాగర్ ,రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పారిస్ ఒలింపిక్స్‌లో మన క్రీడాకారులు మరిన్ని పథకాలు సాధించాలి

- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్యారిస్ ఒలంపిక్స్ 2024 లో మన క్రీడాకారులు మరిన్ని పథకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఇండియా తరపున వివిధ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2024 ప్యారిస్ ఒలంపిక్స్ లో ఇండియా క్రీడాకారులు ఇప్పటికే మూడో పతకం సాధించడం ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు చదువు పైనే కాకుండా క్రీడలలో కూడా రాణించి గొప్ప క్రీడాకారులుగా ఎదిగి మన రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సమాజంలో క్రీడలకు మంచి గౌరవం ఉంటుందని ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్లో స్వప్నిల్ కుసాలే అసాధారణ నైపుణ్యం, పట్టుదలతో కాంస్య పతకం సాధించాడు. ఈ విజయం మన అథ్లెట్లు, కోచ్ లు మరియు సహాయక సిబ్బంది కృషి మరియు అంకితభావానికి నిదర్శనమని ఈ విజయం మన దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్డివో గౌస్ బాషా, షాప్ కోచ్ చంద్రశేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహన్‌ను కలిసిన తుంగ రమణయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ ను జనసేన పార్టీ నాయకులు తుంగ రమణయ్య శుక్రవారం తెనాలిలోని జనసేన పార్టీ ఆఫీస్‌లో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించారు. ఈ సందర్భంగా తుంగ రమణయ్య మాట్లాడుతూ. జనసేన పార్టీలో ఒక కీలకమైన నాయకుడిలా వ్యవహరిస్తూ పార్టీని ముందుకు నడిపించిన మా నాయకులు మనోహర్ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో తనదైన శైలిలో ముందుకెళుతున్నారని తెలిపారు. జనసేన పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ మా అధినాయకుడు పవన్ కళ్యాణ్ కు ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని పార్టీలోని ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన కోరారు.

ఎస్సీ వర్గీకరణ వలన న్యాయం గెలిచింది

విశాలాంధ్ర - బద్వేలు : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకై గత మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో జరిగిన ఉద్యమం ఫలితంగా నిన్నటి రోజున భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించడం సమంజసం అని ఏడుగురితో కూడిన అత్యున్నత ధర్మాసనం తీర్పు వెలువరించిన నేపథ్యంలో శుక్రవారం బద్వేలు పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ "న్యాయం గెలిచింది" అంటూ నినాదాలు చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ యస్.సి వర్గీకరణ సాధన వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బద్వేలు పట్టణ యం.ఆర్.పి.యస్ అధ్యక్షులు గౌడుగునూరు ప్రతాప్ మాదిగ మాట్లాడుతూ ఇది న్యాయం గెలుపు మరియు ఉద్యమ ఫలితమే కాని ఎవ్వరూ బాధపడనవసరం లేదు యస్.సి లందరికీ సమన్యాయం జరిగిందని యస్.సి సోదరులందరం కలిసి రిజర్వేషన్ల శాతం జనాభాకు తగినట్లు పెంచుకోవడానికి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. జగ్జీవన్ రావ్ ఆశయ సాధన కమిటీ కార్యదర్శి తలారి రత్నం మాట్లాడుతూ యస్.సి వర్గీకరణ ద్వారా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అట్టడుగు పేద వర్గాల అభివృద్ధికి, సమానత్వానికి రచించిన రాజ్యాంగం గెలిచిందని, భారత అత్యున్నత న్యాయ స్థానానికి ధన్యవాదములు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కొలవలి వేణుగోపాల్ టి.డి.పి బి.సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, యం.ఆర్.పి.యస్ నాయకులు బంకా రంగనాయకులు, గంగిపోగు నర్సింహ్మలు, మొలక గురయ్య, బద్దెపోగు ప్రసాద్, కోడూరు చిన్నయ్య ,టైలర్ శీను, తలారి సుబ్బరాయుడు, నాగార్జున, ఆవాజ్ కమిటి కార్యదర్శి రసూల్, బి.సి సంక్షేమ సంఘం నాయకులు యస్.యన్ సుబ్బరాయుడు, రాజగోపాల్, మణికంఠ, వెంకటరమణ, డి.బి.యఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యన్.చిన్నయ్య, దళిత నాయకులు బాలరాజు, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారి కొప్పర్తి మోహన్ రెడ్డిపై

కాల్ మనీ కేసు బనాయించాలి

ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చెన్నూరు మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గాజులపల్లె శివ నాథ్ రెడ్డి అలియాస్ శివ, కడప టౌన్ సెవెన్ రోడ్ సర్కిల్ నందు వి ఆర్ సి ఆర్ ట్రావెల్స్ లో టికెట్ బుకింగ్ కౌంటర్ నందు పనిచేస్తూ ఉండేవాడు, గడిచిన కొద్ది రోజుల క్రితం తన కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా కొంతమేరకు కడప నబి కోటకు చెందిన కొప్పర్తి మోహన్ రెడ్డి అనే ఫైనాన్సర్ దగ్గర పది రూపాయల వడ్డీతో కొంతమేరకు అప్పు చేసి నెల నెల వడ్డీలు చెల్లిస్తూ ఉండేవాడు, ఇక వడ్డీలకు బారు వడ్డీ, చక్ర వడ్డీలు చెల్లిస్తూ, డబ్బులు కట్టలేని పరిస్థితుల్లో తనకు కొంత సమయం ఇవ్వమని కోరగా 1-8-2024తారీకు సాయంత్రం ఏడు గంటలకు కడప ఏడు రోడ్ల కూడలి వద్ద శివనాథరెడ్డిని షర్టు పట్టుకొని చెప్పుకోలేని భాషలో నీచాతి నీచంగా తిట్టడం,కొట్టడం జరగడంవల్లఅవమాన భారంతో తన సొంత గ్రామమైన ఉప్పర పల్లెలోని తన ఇంట్లో ఉరి వేసుకుని మరణించాడని ఈ మరణానికి కారకుడైన కొప్పర్తి మోహన్ రెడ్డి కాల్ మనీ కేసు బనాయించాలని జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి ఇటువంటి వడ్డీ వ్యాపారస్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొప్పర్తి మోహన్ రెడ్డి ఇదే కాక గతంలో ఇతని అధిక వడ్డీల తట్టుకోలేక ఇంకొంతమంది మరణించిన మాట వాస్తవం అని ఆయన తెలియజేశారు, ఇప్పటికైనా ఫైనాన్సర్ కొప్పర్తి మోహన్ రెడ్డిపై చర్యలు తీసుకొని శివ కుటుంబానికి న్యాయం చేయాలని ఇలాంటి వ్యాపారస్తులపై జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి ఇతనిపై కాల్ మని కేసులు పెట్టి జైల్లోకి పంపాలని ఆయన తెలియజేశారు ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు లింగ మూర్తి పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సిద్ది రామయ్య మక్బూల్‌భాషలు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రక్తదానం ప్రాణదానంతో సమానమని డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని రవి హాల్ ఏరియా కి చెందిన శ్రీలతా అనే గర్భిణీ స్త్రీ కి అత్యవసర పరిస్థితుల్లో నాయబ్ సాబ్ వీధి కి చెందిన రెడ్డమ్మ అనే స్త్రీ కి గర్భ సంచి ఆపరేషన్ కు అరుదుగా దొరికే (0-)రక్తం శ్రీను అనే సాఫ్ట్ వేర్ ఇంజనీర్ చే (0-) అలాగే, (0o) కరెంట్ ఆఫీస్ ఉద్యోగి వెంకట్ చే రక్తదానాలు చేయించినట్లు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ కమిటీ సభ్యులు మహమ్మద్, అసరార్,రక్తదాతలు రక్త నిధి సిబ్బంది సవిత పాల్గొన్నారు.

జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కొండాయపాళెంలోనినగరపాలక ప్రాథమికపాఠశాలలోశు క్రవారం జాతీయజెండారూపకర్తపింగళి వెంకయ్య148వజయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలప్రధానోపాధ్యాయుడు యంభాస్కరరావువిద్యార్థులతో కలిసి పింగళి వెంకయ్య చిత్ర పటానికి నివాళులుఅర్పించి పింగళివెంకయ్య,స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ జాతీయపతాక రూపకర్త. 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించాడు. భారత జాతిమువ్వన్నెలజెండా ,తెలుగు జాతి ముద్దుబిడ్డ అని అన్నారు. ఆయన్ని మనం స్ఫూర్తి గా తీసుకోవడంమనకర్తవ్యంఅని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, కిరణ్, వాలంటీర్ రాశి విద్యార్థులు పాల్గొన్నారు

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో వెండి ఆభరణాల ప్రదర్శన

విశాలాంధ్ర-నెల్లూరు: మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నెల్లూరు షోరూంలో ప్రవేశపెడుతుంది "వెండి ఆభరణాల ప్రదరన". ఈ ప్రదరవ భాగంగా, వెండి అభరణాలు మరియు వెండి వస్తువులను ప్రదరిస్తుంది. ఈ ప్రదరవను ముఖ్యఅతిధులు -గారిచే, మలబార్ గోల్డ్ %డ% డైమండ్సే మేనేజెమెంట్ టీం మెంబెర్స్ మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు.ఈ ప్రదరథలో భాగంగా, వెండి సామాగ్రి మరియు పట్టీల పై 25% వరకు తగ్గింపు. వెండి ఆభరణాల %వీ=ా% విలువ పై ఫ్లాట్ 10% తగ్గింపు పొందగలరు. ఈ ప్రదరన కేవలం మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ నెల్లూరు షోరూంలో 03 ఆగస్టు నుండి 12 ఆగస్టు, 2024 వరుకు నిరహించబడుతుంది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 నాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచిత్రమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదరక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిరహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటపుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మారిడ్డిపై శూన్యతగ్గింపు, వజ్రాల మారిణి పై 100% విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హోల్ మారుతో ధృవీకరించబడిన సరమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణత పరీక్షలు నిరహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబాక్ గారెంటీ, నాణతను తనిఖీ చేయడానికి కారైట్ ఎనలైజర్, జీవితకాల నిరహణ మరియు బాధతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్ననమకమైన జూబైలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ కి సంభందించిన మూలమైన సంస్థ, ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటాని సామజిక సంస్థాగత భాదత రూపంలో ఆరోగం, ఉచిత విద్యనిరుపేదలకు గృహ నిరాణం, మహిళా సాధికారత ఇంకా పరావరణ రక్షణ విభాగాలలో తమవంతు సాయం అందిస్తుంది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ఆభరణాల విక్రయ వారంలో ఒక ప్రతేకత ఏరరుచుకుంటూ ఇండియా, సింగపూర్, జీ.సి.సి మొదలగు దేశాలలో 350 షోరూంలతో విస్తరించుకొని ముందుకు సాగుతుంది అని సంస్థ స్టోర్ హెడ్ సాహిల్ గారు వివరించారు.

తాగునీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-లింగసముద్రం: ప్రజల సమస్యలు గుర్తించి వెనువెంటనే సమస్య పరిష్కారం చేసి తాను ప్రజల పక్షపాతినని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిరూపించారు మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో ప్రజలు నీరు సరఫరా కాటు లేదని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన ఆయన వేణు వెంటనే అధికారులకు సూచనలు చేయటంతో అధికారులు మనోహర్ వద్దనున్న బోరు రిపేరు చేయించి కొత్త మోటర్ ఏర్పాటు చేసి ఊరు ప్రజలకు తాగునీరు అందించాలి సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

పోలీసులు, వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి:ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: **పోలీసులు**, వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారనిఎస్పిజికృష్ణ కాంత్ అన్నారు.శు క్రవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగాఆయనమాట్లాడుతూవిధినిర్వాహణలో వైద్యులు, పోలీసులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా పి.హెచ్.పి అసోసియేషన్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తుందని పి.హెచ్.పి జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ వివరించారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు, రొట్టెల పండుగ ఇలాంటి కార్యక్రమాల్లో కూడా తమ సభ్యులు విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలియజేశారు. పీ.హెచ్.పీలు చేస్తున్న సేవలను ఎస్పీ అభినందించారు. అనంతరం ఎస్పీని పి.హెచ్.పి జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి.పి అండ్ పి.హెచ్.పి.డబ్ల్యూ.ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్ గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, డివిజన్ సెక్రెటరీ నరసాపురం ప్రసాద్ పాల్గొన్నారు.

సౌత్ మోపూరు గ్రామం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలోపర్యటించి అనంతరంప్రభుత్వ జూనియర్ కళాశాలలోవిద్యార్థినివిద్యార్థులకు నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, బాగ్స్ లను పంపిణి చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. గత మూడు ఎన్నికల్లో ఈ గ్రామ ప్రజలు నన్ను పార్టీలకు అతీతంగా అక్కున చేర్చుకున్నారు. సౌత్ మోపూరు గ్రామంలో డిగ్రీ కళాశాల నిర్మాణానికి కృషి చేస్తా. సౌత్ మోపూరు గ్రామ ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి అన్నారు. పైకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, సిపిఐసీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య, ఎంపీటీసీ రాపూరు చెంచమ్మ, సర్పంచ్ తిరివీదుల పోలయ్య, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, రాపూరు శేఖర్, పముజుల సురేష్, అన్నం సుధాకర్ గౌడ్, పముజుల గోపాలయ్య, తుళ్లూరు రామయ్య, చీమల సుధాకర్, తిప్పన కామాక్షయ్య, మన్నవరపు నరసయ్య, మన్నవరపు సుధాకర్, మన్నవరపు భాస్కర్, గుంజి రవి, రమేష్, బట్టా కార్తీక్, శ్రీనివాసులు, వెలసిరి మస్తాన్, శ్రావణ్, శివయ్య,సీనయ్య, పుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

విద్యార్థులకు యూనిఫాంలో పంపిణీ చేసిన కేతాప్రభాకర్ రెడ్డి వర్షిత నీడ్స్ అధినేత గీత ప్రభాకర్ రెడ్డి, సౌత్పపూర్ లోని జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు యూనిఫార్మ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తన చేతనైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రామాయపట్నం పోర్ట్‌ను సందర్శించిన మంత్రులు

విశాలాంధ్ర-నెల్లూరు: రామాయపట్నం అభివృద్ధి పనుల పురోగతి పై అధికారులతో మంత్రులు చర్చించారు. 2025 జూన్ లోగా రామాయపట్నం పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. 2019లో సీఎం చంద్రబాబు నాయుడు రామాయపట్నం పోర్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మంత్రి జనార్ధన్ రెడ్డి 4929 కోట్ల వ్యయంతో పోర్ట్ నిర్మాణం చేస్తామన్నారు. ఇప్పటివరకు రూ. 1300 కోట్ల తో 51శాతం పనులు పూర్తయ్యాయి అని మంత్రి జనార్ధన్ రెడ్డి ప్రతి నెలా పోర్ట్ పనుల పురోగతి పై ప్రోగ్రెస్ రిపోర్ట్ అందించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి జనార్ధన్ రెడ్డి రామాయపట్నం చరిత్రలో ఈరోజు మరపురాని రోజు అని అన్నారు. మంత్రి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే లు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు ఒకేరోజు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి విమానాశ్రయం, రామాయపట్నం పోర్ట్ మేజర్ ప్రాజెక్టు లను పరిశీలించి సమీక్ష చేయడం శుభపరిణామం మంత్రి ఆనం రానున్న ఐదేళ్లలో నెల్లూరు జిల్లా లో పెండింగ్ ప్రాజెక్టు లను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం,మంత్రి ఆనం రామాయపట్నం పోర్ట్ తో ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు :మంత్రి ఆనం పోర్ట్ సమీప గ్రామాల్లో భూ సమస్యలు, నష్టపరిహారం మొదలైన సమస్యల పరిష్కరిస్తామన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
వింజమూరు, కొడవలూరు, దగదర్తి

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 8074872332